## క్లుప్తంగా

### మెనూ ప్రకారం భోజనం
మండల ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి


ఉప్పగడ్డ తండా సమీపంలోని గురుకుల హాస్టల్‌లో వంటలను పరిశీలిస్తున్న శ్రీలక్ష్మి

**మహేశ్వరం:** హాస్టళ్లలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్, మండల ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఉప్పుగడ్డ తండా సమీపంలోని గిరిజన బాలుర గురుకుల హాస్టల్‌ను ఆమె సందర్శించి, వంట శాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాల సమావేశాల్లో డెంగీ, మలేరియాపై అవగాహన సదస్సులు నిర్వహించుకోవాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ సీజనల్ వ్యాధుల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శైలజ, ఎంపీఓ రవీందర్, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### రేపు కూరగాయల పెంపకంపై శిక్షణ

**తుక్కుగూడ:** రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యానశాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఇంటి ఆవాసాలు, బాల్కనీలో కూరగాయల పెంపకంపై శిక్షణ ఇవ్వనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ పేర్కొన్నారు. అర్బన్ ఫామింగ్ పథకం ద్వారా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ ఉంటుందని తెలిపారు. నగరంలోని రెడ్‌హిల్స్ (టీహెచ్‌టీఐ) నాంపల్లిలో ఉచిత శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వెంకట్రామ్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ శిక్షణలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ముర్రుపాలు బిడ్డకు మేలు
సీడీపీఓ శాంతిశ్రీ


ప్లకార్డులు చేతబూని అవగాహన కల్పిస్తున్న శాంతిశ్రీ తదితరులు

**కందుకూరు:** పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రుపాలు పట్టించడమే మేలని సీడీపీఓ శాంతిశ్రీ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నేదునూరులో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి బిడ్డకు పాలు ఇస్తే ఇద్దరికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. పుట్టిన వెంటనే తల్లి పాలే తాగించాలన్నారు. ఈ పాలలో బిడ్డకు అవసరమైన పౌష్టికాహారం ఉంటుందని, భవిష్యత్‌లో వారిలో వ్యాధినిరోధక శక్తి పెంపొంది ఆరోగ్యంగా ఎదుగుతారని సీడీపీఓ చెప్పారు. అనంతరం తల్లి పాల అవశ్యకతను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, ప్రత్యేకాధికారిణి లావణ్య, హెచ్‌ఎం రాజశేఖర్, సూపర్‌వైజర్ ఇందిర, అంగన్‌వాడీ టీచర్లు యశోద, సుమతి, భారతమ్మ, షాజహాన్, సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

### తిరుపతిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

**మహేశ్వరం:** సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు, ఎనుముల తిరుపతి రెడ్డి జన్మదినం సందర్భంగా పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది కరుణాకర్‌రెడ్డి గురువారం నగరంలోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయుఆరోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని కరుణాకర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

### వరద బాధితులకు అండగా నిలవాలి
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్:** కేరళలోని వయనాడ్‌లో వరద బాధితులకు అందరూ అండగా నిలబడాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని వరద బాధితుల కోసం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేరళలో వరదల బీభత్సంతో వయనాడ్ ప్రాంతం పూర్తిగా నీటిలో మునిగిపోయిందన్నారు. ప్రకృతి విపత్తు కారణంగా ప్రజలందరూ నిరాశ్రయులుగా మారారన్నారు. అక్కడి ప్రజలు ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారని, ప్రజలందరూ మానవతా దృక్పథంతో స్పందించి వరద బాధితులను ఆదుకునేందుకు తమవంతు సహాయ సహకారాలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు చెంది తిరుపతి రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు, కొమ్ము కృష్ణ, జంగ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.


బడంగ్‌పేట్: మహిళలకు అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ భీమిడి స్వప్న


మీర్‌పేట: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ చంద్రశేఖర్


పహాడీషరీఫ్: సిబ్బందితో ఆయిల్ బాల్స్ వేయిస్తున్న జలపల్లి కమిషనర్ వాణిరెడ్డి

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

**నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వదలాలి**
- జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్, మండల ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి
- కొనసాగుతున్న స్వచ్ఛదనం- పచ్చదనం


మహేశ్వరం: దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేస్తున్న సిబ్బందితో ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి

**మహేశ్వరం:** ప్రతిఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉండొచ్చని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్, మండల ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని మహేశ్వరం గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు ఆమె ఎంపీడీఓ, అధికారులతో కలిసి సందర్శించారు. మురుగు నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్‌లను వదిలి శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసలే వర్షాకాలం ఇళ్ల పక్కన మురుగు చేరకుండా, నీరు నిల్వ ఉండకుండా, పిచ్చి మొక్కలు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో యాంటీ లార్వా, ఫాగింగ్ చేపట్టాలన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. అంతకు ముందు ఆమె మహేశ్వరం, సిరిగిరిపురంలో ఆమె పర్యటించారు. నీరు నిల్వ ఉన్న చోట ఆ యిల్ బాల్స్‌ను వదిలి ప్రజలు, పంచాయతీ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శైలజ, ఎంపీఓ రవీందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

**బడంగ్‌పేట్‌లో..**

**బడంగ్‌పేట్:** స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం 30వ డివిజన్‌లోని అరవ బస్తీలో చిన్నారులు, మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ భీమిడి స్వప్న హాజరయ్యారు. ఏఎస్‌ఎం, ఆశావర్కర్లతో కలిసి ఇంటింటికి తిరిగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించి చిన్నారుల శుభ్రత విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వప్న మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వల్ల కలిగే అనర్థాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్యంగా ఉంటేనే ఏ రోగాలు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు నాగిరెడ్డి, జంగయ్య, ఏఎస్‌ఎం పర్వీన్, ఆశావర్కర్లు, శానిటేషన్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

**వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి : కమిషనర్ చంద్రశేఖర్**

**మీర్‌పేట:** సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు పాటించాలని మీర్‌పేట కార్పొరేషన్ కమిషనర్ చంద్రశేఖర్ సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని కాలనీల్లో, మీర్‌పేట, జిల్లెలగూడ ప్రభుత్వ పాఠశాలల్లో డెంగీ, మలేరియాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా అన్ని వార్డుల్లోని కాలనీల్లో ఫాగింగ్ చేయిస్తున్నామన్నారు. నీటినిల్వ ఉన్న చోట యాంటీ లార్వా రసాయనాలను పిచికారీ చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గజ్జెల రాంచందర్, డీఈ వెంకన్న, మేనేజర్ చంద్రప్రకాశ్, ఆర్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమేశ్, బాలాపూర్ యూపీహెచ్‌సీ వైద్యురాలు బాలమణి, మెడికల్ సూపర్‌వైజర్ రాజేందర్‌రెడ్డి, సిబ్బంది అజయ్‌కుమార్, సైదులు, పాల్గొన్నారు.

**పహాడీషరీఫ్‌లో..**

**పహాడీషరీఫ్:** జల్‌పల్లి మున్సిపాలిటీలో స్వచ్ఛదనం-పచ్చదనం డ్రైవ్ కొనసాగుతుంది. మున్సిపాలిటీలో కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి పర్యవేక్షించారు. డెంగ్యూ, మలేరియాపై స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆశా వర్కర్లు ప్రచారం నిర్వహించారు. అన్ని వార్డుల్లో ఆరోగ్య సిబ్బంది జ్వర పరీక్షలు నిర్వహించారు. యాంటీ లార్వా, దోమల తగ్గించేందుకు ఫాగింగ్ చేపట్టారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**బడంగ్‌పేట్:** కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు గురువారం మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి విచ్చేసి స్థానిక కార్పొరేటర్లతో శంకుస్థాపన చేశారు. 22వ డివిజన్‌లోని సాయిప్రభ హోమ్స్ కాలనీలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కాలనీవాసులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మేయర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడారు. కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. శంకుస్థాపన చేసిన పనులను త్వరగా చేపట్టే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లిక్కి మమత కృష్ణారెడ్డి, ఏఈఈ బిక్కునాయక్ కాలనీ అధ్యక్షుడు కృష్ణసాగర్, అశోక్‌కుమార్, సంపత్‌కుమార్, అరవింద్, నందు, హరి, కోటిలింగం, కార్తిక్, లావణ్య, రజిని తదితరులు పాల్గొన్నారు.


మేయర్ పారిజాతను సన్మానించిన కాలనీవాసులు

**వైకుంఠపురంలో..**

9వ డివిజన్‌లోని వైకుంఠపురం కాలనీలో డ్రైనేజీ నిర్మాణానికి మేయర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పనులు ప్రారంభించారు. కాలనీల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న మేయర్, కార్పొరేటర్‌కు కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేటర్ నిమ్మల సునిత, డీఈఈ జ్యోతిరెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, కృష్ణగౌడ్, సురేందర్, పాల్గొన్నారు.

# కార్పొరేషన్ అభివృద్ధే లక్ష్యం


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- నిర్మాణ పనులకు నిధులు మంజూరు

**మీర్‌పేట:** కార్పొరేషన్ అభివృద్ధే లక్ష్యమని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం కార్యాలయ సమావేశ మందిరంలో మేయర్ ఎం దుర్గాదీప్‌లాల్ చౌహాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేషన్ పరిధిలోని ఆయా డివిజన్లలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.20 కోట్లు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆయా డివిజన్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్లకు హామీ ఇచ్చారు. అనంతరం అత్యవసర పనుల గురించి చర్చించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్‌లీడర్లు అర్కల భూపాల్‌రెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, డీఈ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ**

మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలో సీఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్న 20 మంది లబ్ధిదారులకు గురువారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రూ.10 లక్షల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

**సీఐ వెంకటేశ్వర్లు**

**మహేశ్వరం:** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకమని మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని మన్సాన్‌పల్లి చౌరస్తాలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు, దొంగతనాలు నివారించొచ్చన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాలతో వాటిని గుర్తించి నిందితులను పట్టుకోవడానికి సహకరిస్తాయన్నారు. ప్రతి గ్రామంలోని బస్తీలు, కాలనీలు, చౌరస్తాలలో తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మన్సాన్‌పల్లిలో సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు వెంకట్‌రెడ్డి, రవీందర్, మాజీ సర్పంచ్‌లు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను సన్మానిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

# డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

**హస్తినాపురం:** డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ అన్నారు. గురువారం ఆమె అధికారులతో కలిసి సాగర్‌ఎన్‌క్లేవ్ కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో డ్రైనేజీ పొంగకుండా నాలాల లో పూడికతీత పనులను సత్వరమే చేపట్టాలన్నారు.


డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సుజాతనాయక్

### రైతు బజార్‌లో కూరగాయల ధరలు

**దిల్‌సుఖ్‌నగర్:** సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమోటా రూ.25, వంకాయ రూ.35, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.50, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.28, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.23, క్యారెట్ రూ.35, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.37, ఉల్లిగడ్డ రూ.38, గోకరకాయ రూ.28, దోసకాయ రూ.15, సొరకాయ రూ13, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.10, చిక్కుడుకాయ రూ.65, అర్వి రూ.40, మునగ రూ.35, చిలుకడ దుంప రూ.45, బీట్‌రూట్ రూ.23, కీర రూ.25, బీన్స్ రూ.50, క్యాప్సికమ్ రూ.50. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

### ఇబ్బందులు తలెత్తకుండా పూడికతీత పనులు

**మన్సూరాబాద్:** వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నాలాల్లో పూడికతీత పనులను చేపడుతున్నామని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. స్వచ్ఛదనం..పచ్చదనంలో భాగంగా గురువారం డివిజన్ పరిధి ఆగమయ్యనగర్ కాలనీలో నాలా పూడికతీత పనులను హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్యతో కలిసి పరిశీలించారు. ఇన్‌చార్జి మంజుల, ఇంజినీరింగ్ ఈఈ రమేష్‌బాబు, వర్క్ ఇన్‌స్పెక్టర్ సీతారాం, జవాన్ శ్రీనివాసరావు, కరుణాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

# కార్మికులను విస్మరిస్తున్న ప్రభుత్వం


చేవెళ్లలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు, నాయకులు

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**చేవెళ్ల:** జీపీ కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని, ఎన్నికలు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం కార్మికులు విధులు బహిష్కరించి నిరసన, ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. అనంతరం శంకర్‌పల్లి చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్మికులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. రాష్ట్రంలో 12,769 పంచాయతీలలో 52 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్నారని చెప్పారు. గతంలో 24 రోజులు సమ్మెచేస్తే కాంగ్రెస్ నాయకులు వచ్చి వారి వెంటే ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికలు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ మొయినాబాద్ మండల నాయకుడు ప్రభుదాస్, గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షుడు నర్సింహా, మొయినాబాద్ మండల అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, షాబాద్ ఉపాధ్యాక్షుడు టి.నర్సింహా, యాదయ్య, శంకర్‌పల్లి కార్యదర్శి సుజాత, నాలుగు మండలాలకు చెందిన నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.


**CAUTION NOTICE**

The general public are hereby informed on behalf of my client, in respect of below mentioned the land namely **Daduvai Anjaiah** is the father of my client and he is the protected tenant and my client and her sisters are the daughters of the Late. **Daduvai Anjaiah, Sri Salivendra Veeramani, D/o: Daduvai Anjaiah,** W/o:Someswar Swamy, R/o.Gattupally Village, Maheswaram Mandal, Ranga Reddy, That my client and her family members are the legal Heirs and the absolute owners and possessors of dry land to the extent of Sy.No:35, **Ac.10-13 guntas, In Sy No:36 Ac:8-03 Guntas, Sy.No:38 Ac:16-10 Guntas, Sy.No:85 Ac:16-12, Sy.No:86 Ac:10-25 Guntas, Total Ac:61-20 Guntas, is situated at Mansanpalli Village, Maheswaram Mandal, Ranga Reddy District** in total land as mentioned in above schedule of property, having acquired the same through their deceased father. The details of property is delineated in the schedule hereunder:

**SCHEDULE OF PROPERTY: Item No.1:** All that part and parcel of dry land to an extent of situated at **is situated at Mansanpalli Village, Maheswaram Mandal, Ranga Reddy, District, TS.** bounded by: **NORTH:** Land of Bhoopal Reddy, Adivi Reddy, **SOUTH:**Land of Vital Reddy, Pochi Reddy, Prathap Reddy, **EAST:** Road, **WEST:**Land of Mangali Jangaiah, Kistaiah, Narayana. Regarding the said property, one Petition filed before the Tahsildar at Maheswaram Mandal in File No:D/2547/2028 is pending and my clients are the Respondents inrespect of the above mentioned petition. It is brought to the notice of my client that while pendency of the case in before the Tahsildar, Mandal Office at Maheswaram Mandal, R.R.District, and some third parties are vehemently trying to sell the above property to others to cheat and cause wrongful loss to them. Therefore, the general public are hereby cautioned not to enter into any kind of transaction/agreement of sale/GPA/MOU/ Agreement/deal with some others herein and also with the third parties in respect of the above schedule property. In spite of this Caution Notice, if anybody ventures to enter into any kind of transaction/agreement of sale/ GPA/MOU/Agreement/deal with the third parties herein and also with the third parties, it will be at their own risk and peril only, and so, my client and her sisters are not responsible for the same.

Sd/- **V. Prabhakar Reddy,** Advocate, Hyderabad. **Cell: 90001 53091**



బోదంపహాడ్‌లో రైతులు సాగు చేసిన పత్తి పంట

# తెగుళ్లతో జాగ్రత్త!

- వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు చీడపీడలతో ప్రమాదం
- సస్యరక్షణ చర్యలతోనే నివారణ
- మండల వ్యసాయాధికారి వెంకటేశం

**షాబాద్:** మండలంలో సాగు చేస్తున్న మొక్కజొన్న, పత్తి, వరిని ప్రస్తుతం వివిధ తెగుళ్లు ఆశిస్తున్నాయి. తగిన యాజమాన్య పద్ధతులు పాటించకుంటే ముప్పు తప్పదని వ్యవసాయ అధికారులు హెచ్చరిస్తున్నారు. మొక్కజొన్న, వరి, పత్తిలో తెగుళ్లు కనిపిస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టి పంటలను కాపాడుకోవాలని మండల వ్యసాయాధికారి వెంకటేశం రైతులకు సూచించారు. ప్రస్తుతం మొక్కజొ న్న, వరి, పత్తిని ఆశించే తెగుళ్లు, వాటి నివారణ చర్యల గురించి ఆయన రైతులకు చేసిన సూచనలు.

**వరిలో తెగుళ్లు, నివారణ చర్యలు..**

ప్రస్తుతం వరికి అగ్గి తెగులు ఆశించే ప్రమాదముంది. తెగులు ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి. ట్రై సైక్లోజోల్ 0.5 గ్రాములు లేదా ఇసోప్రాథయోలిన్ 0.5 మి.లీ లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. పిలకలు లేదా దుబ్బు చేసే దశలో ఉన్న వరి పంటలో కాండం తొలిచే పురుగు ఆశించే ప్రమాదముంది. దీని నివారణకు 10కిలోల కార్బోఫ్యురాన్ 3జీ గుళికలు లేదా 4 కిలోల క్లోరాంట్రినిలిప్రోల్ 0.4జీ గుళికలను వేసుకోవాలి. వరిని బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు కూడా ఆశించే అవకాశముంది. దీని నివారణకు 30 గ్రాముల కాపర్, ఆక్సీక్లోరైడ్ 2 గ్రాముల ప్లాంటోమైసిన్ మందును లీటర్ నీటిలో కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి. అదేవిధంగా వరిని ఉల్లికోడు ఆశిస్తే పురుగు ఉధృతిని ఎప్పటికప్పుడూ గమనించాలి. ఇప్పటికే అక్కడక్కడ తాటాకు తెగులు కనిపిస్తోంది. దీని నివారణకు 2 మి.లీ ప్రొఫెనోఫాస్ లేదా 2.5 మి.లీ క్లోరోఫైరిపాస్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. కొన్ని పంటల్లో ఆకు ముడత కూడా కనిపిస్తోంది. దీని నివారణకు 2 గ్రాముల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును లీటర్ నీటిలో కలిపి పంటపై పిచికారీ చేసుకోవాలి.


అంతారంలో మొక్కజొన్న పంట



**పత్తిలో తెగుళ్లు, నివారణ చర్యలు..**

ప్రస్తుతం పత్తి పంటలో పేనుబంక ప్రభావం కనిపిస్తోంది. దీని నివారణకు 5.మి.లీ వేపనూనె, 0.25 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ మందును లీటర్ నిటిలో కలిపి పంటపై పిచికారీ చేసుకోవాలి. తామర పురుగు, పచ్చదోమ ఆశిస్తే 2 మి.లీ ఫిప్రోనిల్ లేదా 0.3 గ్రాముల ఫ్లోనికామిడ్ లేదా 0.75 మి.లీ సల్ఫాక్సాఫ్లోర్ మందును లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేయాలి. పండాకు తెగులు ఆశిస్తే మెగ్నీషియం ధాతు లోపం నివారణకు 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్‌ను లీటర్ నీటిలో కలిపి పంటపై పిచికారీ చేయాలి. బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. పత్తిలో అక్కడక్కడ గులాబీ రంగు పురుగు ప్రభావం ఉన్నట్లు తెలుస్తోంది. దీని ఉనికిని గమనించడానికి ఎకరాలకు 4 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకొని వరుసగా 3 రోజులు 7–8 తల్లిరెక్కల పురుగులు గమనించినట్లయితే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నివారణకు 1.5 గ్రాముల థయోడికార్బ్ లేదా 2 మి.లీ క్లోరోఫైరిపాస్ మందును లీటర్ నీటిలో కలిపి పంటపై పిచికారీ చేయాలని వ్యవసాయాధికారి సూచించారు.


సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
బి. కిరణ్‌కుమార్
9912220386